ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 28.09.2025 సమయం : 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. పరిశుభ్రత అనేది ఇంటికే పరిమితం కారాదని, సమాజం అంతటా పరిశుభ్రతను బాధ్యతగా స్వీకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈరోజు ఆకాశవాణి ద్వారా ప్రధానమంత్రి మన్ కి బాత్ ప్రసంగం చేశారు.

2. వచ్చే ఏడాది మార్చ్ 31 నాటికి మన దేశం నుంచి వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెడతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.

3. ఢిల్లీలో జరిగిన ప్రపంచ ఆహార సదస్సు సందర్భంగా మన దేశంలో ఆహారోత్పత్తి రంగంలో లక్ష కోట్ల రూపాయల మేరకు పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి.

4. ఆసియా కప్ క్రికెట్ ఫైనల్ లో ఇంకొద్దిసేపట్లో దుబాయ్ లో భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ తో తలపడుతుంది.

MANKIBAT:

జీఎస్టీ సంస్కరణలతో దేశంలో పొదుపు ఉద్యమం ఆరంభమైందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. స్వదేశీ నినాదాన్ని జీవన విధానంగా ప్రతిఒక్కరూ స్వీకరించాలని ఆయన ఆకాంక్షించారు. మన్ కీ బాత్ 126వ సంచికలో ఈరోజు ఆకాశవాణి ద్వారా తన మనోభావాలను దేశ ప్రజలతో మోదీ పంచుకున్నారు. వోకల్ ఫర్ లోకల్ భావజాలాన్ని స్ఫూర్తిమంత్రంగా స్వీకరించాలని, దేశంలో తయారయ్యే వస్తువులు వినియోగించడం ద్వారా తయారీదారులకు ఆసరాగా నిలవాలని ప్రధానమంత్రి అన్నారు.

BYTE-GST స్వదేశీ

అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ఖాదీ దుస్తులు ధరించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాల్లో ఖాదీ దుస్తుల పట్ల ప్రజల్లో ఆదరణ పెరిగిందని.. దీని వల్ల చేనేత రంగానికి చేయూత లభించిందని ఆయన అన్నారు. చేనేతలు, హస్తకళలు, మన సంస్కృతి సంప్రదాయాలను ఆవిష్కరిస్తాయని వీటిలో సరికొత్త ఆవిష్కరణల ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ప్రధానమంత్రి అన్నారు.

BYTE: ఖాదీ

ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని నింపుతోన్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆ సంస్థ చేస్తోన్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. 1925 సంవత్సరంలో విజయదశమి రోజు ప్రారంభమైన RSS, శతాబ్దకాలంగా తన ప్రయాణాన్ని అవిశ్రాంతంగా కొనసాగిస్తోందన్నారు. స్వచ్ఛంద సేవకు పునరంకితమవుతున్న RSS సంస్థకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

BYTE: RSS

కళ,సాహిత్యం, సంస్కృతికి ఎల్లలు లేవని అవి విశ్వజనీనమైనవని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పారిస్ లోని సౌంత్ఖ మండప అనే సాంస్కృతిక సంస్థ భారతీయ సంప్రదాయ శాస్త్రీయ

నృత్యానికి విశేషమైన ప్రాచుర్యాన్ని కల్పిస్తుందని ఆయన ప్రశంసించారు. ఆ సంస్థ 50 వసంతాలు పూర్తిచేసుకుని విదేశాల్లో భారతీయ కళలు ఔన్నత్యాన్ని చాటుతోందన్నారు.

BITE: కళలు

రాబోయే పర్వదినాల సందర్భంగా దేశప్రజలందరూ తమ గృహాలను అందంగా తీర్చిదిద్దుకుంటారు. అయితే పరిశుభ్రత అనేది ఇంటికే పరిమితం కారాదని, వీధి, గ్రామం, సమాజం, ఇలా అంతటా పరిశుభ్రతను బాధ్యతగా స్వీకరించాలని స్వచ్ఛ భారత్ సాకారానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రధానమంత్రి కోరారు.

BYTE:స్వచ్ఛత

అమిత్ షా:

వచ్చే ఏడాది మార్చ్ 31 నాటికి మన దేశం నుంచి వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెదతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. న్యూఢిల్లీలో ఈరోజు నక్సలైట్ ముక్తభారత్ సదస్సు ముగింపు సమావేశంలో మాట్లాడుతూ అమిత్ షా .. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు భారత్.. ప్రధానంగా మూడు ప్రదేశాల్లో అంతర్గత భద్రత సమస్యలు ఎదుర్కొందని జమ్మూ కాశ్మీర్ ఈశాన్య రాష్ట్రాలు వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన కారిడార్లు జాతీయ భద్రతకు హింసాత్మక సంఘటనలు ముప్పుగా పరిణమించాయని అమిత్ షా చెప్పారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యూహాన్ని అనుసరించిందని ఆయన చెప్పారు . ఈశాన్య ప్రాంతాల్లో 2014 - 2024 సంవత్సరాల మధ్య తీవ్రవాద సంఘటనల్లో మరణించిన భద్రత సిబ్బంది సంఖ్య 70 శాతం మేరకు తగ్గిందని ఆయన చెప్పారు.

Encounter:

చత్తీస్గఢ్ లోని కంకడ్ జిల్లాలో ఈరోజు జరిగిన ఎన్కౌంటర్లో ఒక మహిళతో సహా ముగ్గురు మావోయిస్టులు మరణించారు. వారి మృతదేహాలను భద్రత సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఆయుధాలు, మందు గుండు సామాగ్రి లభ్యమయ్యాయి.

nsd

**తొక్కిసలాట:**

తమిళ నాడులోని కరూర్ లో ఒక రాజకీయ ర్యాలీలో తొక్కిసలట సంఘటనపై దర్యాప్తు సరిపేందుకు తమిళనాడు ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ను ఏర్పాటు చేసింది హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అరుణా జగదీష్ కమిషన్కు నేతృత్వం వహిస్తారు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. తమిళ నటుడు విజయ్ స్థాపించిన వెట్రి తమిళ కళగం పార్టీ నిర్వహించిన రాజకీయ ర్యాలీ సందర్భంగా ఈ తొక్కి సలాట జరిగింది. వివిధ ఆస్పత్రుల్లో ప్రస్తుతం 80 మంది చికిత్స పొందుతున్నారని వైద్య విద్యా డైరెక్టర్ తెలియజేశారు మృతులను గుర్తించే ప్రక్రియ పూర్తయి, వారి మృతదేహాలను కుటుంబాలకు అప్పగించారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల చొప్పున ప్రధానమంత్రి జాతీయ సహాయనిధి నుంచి ఎక్స్ గ్రేషియాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. టీవీకే వ్యవస్థాపకుడైన విజయ్.. మరణించిన వారి కుటుంబాలకు రూ. 20 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆసుపత్రిని సందర్శించి భవిష్యత్తులో ఇటువంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

nsd

**ఆహార సదస్సు:**

ఢిల్లీలో ముగిసిన ప్రపంచ ఆహార సదస్సు 2025 సందర్భంగా మనదేశంలో ఆహార ఉత్పత్తి రంగంలో లక్ష కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి నాలుగు రోజుల ఈ సదస్సులో 26 ప్రముఖ దేశీయ విదేశీ కంపెనీలు అనేక అవగాహన పత్రాలపై సంతకాలు చేశాయి. ఆహార ఉత్పత్తి మంత్రిత్వ శాఖ ఈ విషయం తెలియజేస్తూ ఈ ఒప్పందాల మేరకు దాదాపు 64 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని 10 లక్షల మందికి పైగా వ్యక్తులకు పరోక్షంగా ఉపాధి అవకాశాలను స్థాయిని తెలియజేస్తుంది.

nsd

ఎన్నికలు:

బీహార్ లో శాసనసభ ఎన్నికలు వివిధ రాష్ట్రాల్లో ఎనిమిది శాసనసభ నియోజకవర్గాల ఉప ఎన్నికలకు భారత ఎన్నికల కమిషన్ కేంద్ర పరిశీలకులను నియమించింది ఈ పరిశీలకుల్లో సాధారణ పోలీస్ వ్యయ పరిశీలకులు ఉంటారు ప్రతి నియోజకవర్గంలోనూ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించి మెరుగుదలకు అవకాశం ఉన్న రంగాలను గుర్తించి ఆచరణ కోసం సిఫారసులు చేస్తారు.

nsd

**IMD-WEATHER**:

రానున్న మూడు నాలుగు రోజుల్లో కొంకన్న మధ్య మహారాష్ట్ర గుజరాత్ భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది . ముంబై తో సహా ఉత్తర కొంక ఉత్తర మధ్య మహారాష్ట్ర దక్షిణ గుజరాత్ లో కూడా భారీ వర్షాలు కురుస్తాయి . ఉత్తర మధ్య మహారాష్ట్ర సమీపంలో ఉన్న అల్పపీడనం ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తున్నాయి . కోస్తా, కర్ణాటక , తూర్పు రాజస్థాన్ , కేరళ , మాహే , మరాఠ , ఉత్తర కర్ణాటక , తమిళనాడు ,

పుదుచ్చేరి, కరేకల్, తెలంగాణ, బీదర్, పశ్చిమ మధ్యప్రదేశ్లో కూడా ఒకటో తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయి.
nsd

క్రికెట్:

ఏషియా కప్ క్రికెట్ టోర్నమెంట్ లో ఈరోజు దుబాయ్ లో జరిగే ఫైనల్ లో భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్తో తలపడుతుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. చరిత్రలోనే భారత్ పాకిస్తాన్లు ఫైనల్లో తలపడం ఇదే మొదటిసారి . గత 40 సంవత్సరాల్లో ఈ టోర్నమెంట్ 17 సార్లు జరిగింది. ఇంతవరకు 8 సార్లు భారత్ టైటిల్ గెలుచుకోగా.. 20203లో చివరిసారిగా జరిగిన టోర్నమెంట్లో టైటిల్ గెలుచుకుని విజేతగా నిలిచింది.
nsd

Union Home Minister Amit Shah has said that Left-Wing Extremism will be completely eradicated from the country by March 31 next year. Speaking at the valedictory session of Naxal Mukt Bharat in New Delhi today, Mr. Shah said, when the Narendra Modi government came to power in 2014, India faced three major internal security hotspots-Jammu & Kashmir, the Northeast, and the Left-Wing Extremism corridor-where violent incidents were severely affecting national security.

**<><><>**

In Chhattisgarh, three Maoists, including a woman, were killed in an encounter with security forces today in the forests of Tiriyarpani in Kanker district. The bodies of the slain Maoists have been recovered. Security forces seized an SLR, a .303 rifle, a twelve-bore gun, and other Maoist materials from the site.

**<><><>**

The Tamil Nadu government has constituted a one-member commission of inquiry headed by former High Court Judge Justice Aruna Jagadeesan to investigate the tragic stampede incident at a political rally in Karur which claimed 40 lives. The incident occurred yesterday during a massive gathering organized by the Tamilaga Vetri Kazhagam (TVK) to welcome actor-turned-politician and party's founder Vijay. According to the Director of Medical Education, 80 people are currently undergoing treatment across various hospitals. The identification process of all deceased victims has been completed, and their mortal remains have been handed over to their families.

**<><><>**

World Food India 2025 concluded in New Delhi today with investment commitments exceeding one lakh crore rupees, marking one of the largest announcements in India's food processing sector. Over the four-day event, 26 leading domestic and international companies signed Memoranda of Understanding (MoUs). In a statement, the Ministry of Food Processing Industries said, these agreements are expected to generate direct employment for over sixty four thousand people and create indirect opportunities for more than ten lakh individuals.

**<><><>**

The Election Commission of India (ECI) has announced the deployment of Central Observers for the upcoming Assembly Elections in Bihar and bye-elections in eight Assembly constituencies across various states. These observers will include General, Police, and Expenditure Observers. They will monitor the electoral process in each constituency, identify areas for improvement, and make actionable recommendations.

**<><><>**

In Cricket, India and Pakistan will face off in the Asia Cup final in Dubai today. The match will start at 8 PM IST. This will be the first India vs Pakistan final in Asia Cup history, across 17 editions and 41 years. India, the most successful side in the competition with eight titles, arrive as defending champions after their 2023 ODI triumph.

**<><><>**

Former Delhi captain Mithun Manhas has been elected as the new president of the Board of Control for Cricket in India (BCCI) during its Annual General Meeting today. Manhas becomes the 37th president of the board, succeeding Roger Binny, who stepped down last month after turning 70.